

నూరు శాతం పన్నులు వసూలు చేయాలి
మున్సిపల్ కమిషనర్

ప్రజాశక్తి - నరసాపురం

ఈ నెలాఖరు నాటికి నూరుశాతం పన్నులు వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ అడ్మిన్ సెక్రటరీలు, ప్లానింగ్ సెక్రటరీలు, నోడల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలోని ఇంటి, ఖాళీ స్థలాలు, తాగునీటి కుళాయి పన్నుల చెల్లింపులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 2023 - 24 వరకూ ఉన్న పన్ను బకాయిలను ఏక మొత్తంగా చెల్లిస్తే అపరాధ రుసుం లేకుండా (వడ్డీ లేకుండా) చెల్లించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

టిక్కెట్ 'చింత'..!

'తమ నాయకుడికి టిక్కెట్ వస్తుందా.. రాదా, ఒకవేళ రాకపోతే పరిస్థితి ఏమిటి? ఒకరికి టిక్కెట్ ఇస్తే మరో నాయకుడు సహకరించే అవకాశం ఉంటుందా'.. ఇలాంటి అనేక ప్రశ్నలు టిడిపి, జనసేన పార్టీల్లోని ఆశావహుల అనుచరగణాన్ని వేధిస్తున్నాయి. పొత్తులో భాగంగా టిడిపి, జనసేన కూటమి రెండు జిల్లాల్లో ఏడు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మిగిలిన స్థానాల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ఇప్పటికీ టిక్కెట్ ఖరారు కాకపోవడంతో సీనియర్ నాయకులు సైతం తమ నియోజకవర్గాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



- టిడిపి, జనసేనలో టిక్కెట్ల గందరగోళం
- దెందులూరులో చింతమనేనికి తప్పని తలనొప్పి
- ఉంగుటూరులో గన్నికి గడిగడి గండం
- నరసాపురం టిక్కెట్‌పై జనసేనలో పందేల జోరు
- తాడేపల్లిగూడెంపై వీడని ఉత్కంఠ
- టిక్కెట్ కోసం సీనియర్ నేతల ఎదురీత

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

టిడిపి, జనసేన పార్టీల్లోని ఆశావహులను టిక్కెట్ చింత వీడలేదు. రెండు జిల్లాల్లో 14 స్థానాలకుగాను ఏడు స్థానాలకు టిడిపి అభ్యర్థులను ప్రకటించింది. ఇక మిగిలిన ఏడు స్థానాల్లో ఎన్ని జనసేనకు కేటాయించారో, టిడిపి ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తుందో ఇప్పటికీ ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా పలు నియోజకవర్గాల్లో సీనియర్ నేతలకు సైతం టిక్కెట్ కోసం ఎదురీత తప్పడం లేదు. దెందులూరు మాజీ ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్‌కు ఈసారి టిక్కెట్ వస్తుందా, లేదా అనే చర్చ పెద్దఎత్తున సాగుతోంది. ఆయన్ని మార్చి చింతమనేని కుమార్తెకు టిక్కెట్ ఇస్తారని పెద్దఎత్తున ప్రచారం సాగుతోంది. దీంతో తన కుటుంబం నుంచి ఎవరూ పోటీ చేయరని, వచ్చే ఎన్నికల్లోనూ తానే ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తానని చింతమనేని ప్రభాకర్ పదేపదే చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దెందులూరు నియోజకవర్గం నుంచి చింతమనేని రెండుసార్లు టిడిపి ఎంఎల్ఎగా గెలిచారు. గత టిడిపి ప్రభుత్వంలో విప్‌గా బాధ్యతలు నిర్వహించారు. వైసిపి ప్రభుత్వంలో అనేక కేసులను ఎదుర్కోవడంతోపాటు జైలుకి సైతం వెళ్లారు. దీంతో చింతమనేనికి టిక్కెట్ ఖాయమని ప్రచారం సాగుతుండగా, మరోపక్క ఈసారి ఆయనకు టిక్కెట్ రాదనే చర్చ సైతం ముమ్మరంగా సాగుతోంది. తొలివిడత జాబితాలో దెందులూరు అభ్యర్థిని ప్రకటించకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని టిడిపి నాయకులు, కార్యకర్తల్లో చర్చ నడుస్తోంది. చింతమనేనికి కాకుండా దెందులూరు స్థానం వేరొకరికి కేటాయిస్తే, సహకరించుకునే పరిస్థితి ఉంటుందా అనే అనుమానాలు నెలకొన్నాయి. టిడిపిలో మరో సీనియర్ నాయకుడు, ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులుకు టిక్కెట్‌పై గడిగడి గండం అన్నట్లు పరిస్థితి తయారైంది. గతంలో ఉంగుటూరు ఎంఎల్ఎగా గన్ని గెలుపొందారు. అదేస్థానం నుంచి పోటీ చేయాలని ఎన్నికల ప్రచారం సైతం నిర్వహిస్తున్నారు. సాధారణంగా జిల్లా అధ్యక్షులు గన్నికి టిక్కెట్ విషయంలో పెద్దగా ఇబ్బంది లేదు. టిడిపి, జనసేన పొత్తుతో పరిస్థితి కొంత క్లిష్టంగా మారింది. జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పత్సమట్ల ధర్మరాజు ఉన్నారు. గడిచిన ఐదేళ్లగా జనసేన తరుపున విస్తృత ప్రచారం నిర్వహించడంతోపాటు అనేక కార్యక్రమాలు చేపట్టారు. పొత్తులో భాగంగా ఉంగుటూరు టిక్కెట్‌ను జనసేనకు కేటాయించినట్లు ప్రచారం సాగుతోంది. దీంతో గన్నికి గండం తప్పదా అనే చర్చ నడుస్తోంది.

జనసేనలో కొనసాగుతున్న ఉత్కంఠ

నరసాపురం టిక్కెట్ అధికారికంగా ప్రకటించపోయినప్పటికీ పొత్తులో భాగంగా జనసేనకు కేటాయిస్తున్నట్లు దాదాపుగా స్పష్టత వచ్చింది. ఇక్కడ కొత్త సమస్య వచ్చి పడింది. ఇటీవలే వైసిపిని వీడిన మాజీ ఎంఎల్ఎ, మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు జనసేనలో చేరారు. గడిచిన పదేళ్లగా ఆ నియోజకవర్గంలో జనసేన ఇన్‌ఛార్జిగా బొమ్మిడి నాయకర్ ఉన్నారు. కొద్దిరోజుల క్రితం వరకూ నాయకర్‌కు టిక్కెట్ ఖాయమనే అభిప్రాయం అందరిలోనూ ఉంది. కొత్తపల్లి చేరికతో జనసేన నుంచి ఆయన పోటీ చేస్తారనే ప్రచారం నడుస్తోంది. జనసేన నుంచి వీరిద్దరిలో టిక్కెట్ ఎవరికి వస్తుందంటూ నియోజకవర్గంలో పెద్దఎత్తున బెట్టింగ్‌లు జరుగుతున్నట్లు ప్రచారం సాగుతోంది. జనసేనకు రాష్ట్రవ్యాప్తంగా 24 టిక్కెట్లు కేటాయిస్తున్నట్లు స్పష్టత వచ్చేసింది. ఐదు నియోజకవర్గాలకు తప్ప మిగిలిన స్థానాల్లో అభ్యర్థులను జనసేన అధినాయకత్వం ప్రకటించలేదు. దీంతో నరసాపురం జనసేన నాయకుల్లో టిక్కెట్ టెన్షన్ నెలకొంది. తొలిజాబితాలోనే అభ్యర్థిని ప్రకటించి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదనే భావన జనసేన నాయకులు, కార్యకర్తల్లో నెలకొంది. తాడేపల్లిగూడెం స్థానంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. జనసేన నుంచి బొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి నుంచి వలవల బాబ్జీ ఇక్కడ టిక్కెట్ ఆశిస్తున్నారు. తొలి జాబితాలో తాడేపల్లిగూడెం స్థానానికి సంబంధించి అభ్యర్థిని ప్రకటించలేదు. దీంతో టిక్కెట్ ఎవరికి దక్కుతుందనే టెన్షన్ టిడిపి, జనసేన శ్రేణుల్లో నెలకొంది. సీనియర్ నాయకులే అయినప్పటికీ టిక్కెట్ కోసం ఎదురుచూడాల్సి రావడంతో వారిలో చింత నెలకొంది. రెండో జాబితా ప్రకటన వెలువడే వరకూ ఈ టిక్కెట్ల టెన్షన్ కొనసాగనుంది.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

సాగునీటి ఎద్దడి ప్రాంతాలపై దృష్టి సారించాలి
కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి - భీమవరం

సాగునీటి ఎద్దడి తలెత్తే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, సాగునీటికి లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కైగాల సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని శివారు ప్రాంతాల్లో రబీ సాగుకు నీటిఎద్దడి ఏర్పడకుండా ముందస్తుగా అన్ని చర్యలూ చేపట్టాలన్నారు. సాగునీరు విడుదల తగినంతగా ఉన్నా కొన్ని ప్రాంతాల్లో ప్రవాహానికి కర్రనాచు అడ్డుగా ఉండటంతో నీటిపారుదల తగ్గుతుందన్నారు. ఈ ప్రాంతాలను గుర్తించి కర్రనాచు తొలగింపునకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వెంటనే గ్రామ కమిటీని విఆర్ఒ, లస్కర్, పోలీస్, వ్యవసాయ శాఖ సిబ్బందితోను, మండల కమిటీలను తహాశీల్దార్, ఇరిగేషన్, ఎస్ఐ, వ్యవసాయ శాఖాధికారులతో ఏర్పాటు చేయాలన్నారు. ఆయా టీములు ప్రతిరోజూ ఒక గంట కాలువలపై పర్యవేక్షణతోపాటు కనీసం ఐదు మంది రైతులను కలిసి వారి ఇబ్బందులను తెలుసుకుని పరిష్కరించాలన్నారు. గత ఖరీఫ్ సీజన్లో 68,796 మంది రైతులకు ధాన్యం కొనుగోలు నిమిత్తం రూ.926.67 కోట్లు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 66,991 మంది రైతులకు రూ.910.43 కోట్లు చెల్లించామన్నారు. 1,305 మంది రైతులకు రూ.16.24 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉందన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కైగాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇంకా చెల్లించాల్సిన మొత్తాన్ని వెంటనే రైతుల ఖాతాలకు జమయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, నీటిపారుదల శాఖ ఇఇ ఎం.దక్షిణామూర్తి, సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి ఎన్.సరోజ, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ కె.మురళీకృష్ణ, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఎ.నాగేంద్రప్రసాదు, నాబార్డు డిడిఎం టి.అనిల్‌కాంత్, ఇన్‌ఛార్జి మార్క్‌ఫెడ్ డిఎం సిహెచ్ఎల్‌డివి.ప్రసాద్‌గుప్తా, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కొట్టి కుటుంబరావు పాల్గొన్నారు.

తాగునీరందించాలని రోడ్డెక్కిన మహిళలు

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని కెపిపాలెం సౌత్ పంచాయతీ పరిధిలోని కొండేటివారి మెరకకు చెందిన హరిజనపేటకు నెల రోజులుగా తాగునీరు సరిగా అందడం లేదంటూ ఆ గ్రామ మహిళలు ఖాళీ బిందెలతో మంగళవారం రోడ్డెక్కారు. ఈ సందర్భంగా సిపిఎం నేత యడ్ల చిట్టిబాబు మాట్లాడారు. పంచాయతీ అధికారులకు తాగునీటి సమస్యపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తాగడానికి నీళ్లు లేక పేటకు దూరంగా పంట కాలువ వద్ద ఉన్న కుళాయి వద్దకు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు మోటార్లతో తాగునీరు చోరీ చేయడంతో శివారు ప్రాంతాలకు నీరందడం లేదన్నారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రామస్తులు కొండేటి తాతాజీ, చినబాబు, పెద్దింట్లు, వరలక్ష్మి, బేబీ, సరోజిని, పాపాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న మహిళలు

మాక్‌డ్రిల్ సమన్వయంతో నిర్వహించాలి
కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలోని పరిశ్రమల్లో రసాయన విపత్తులు జరగకుండా ముందస్తు జాగ్రత్తలపై ఈ నెల ఏడో తేదీన మాక్‌డ్రిల్‌ను జిల్లా అధికారులు సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం విజయవాడ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయం నుండి జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ కమాండెంటు ఆదిత్య కుమార్, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ఆర్.కుర్మనాధ్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ సుమిత్ కుమార్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కర్మాగారాల ఇన్‌స్పెక్టర్ త్రినాథ్, జిల్లా అగ్నిమాపక అధికారి బి.శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి యు.మంగపతిరావు, అధికా రులు పాల్గొన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో తణుకు వెంకట రాయపురం ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్, పాల కోడేరులోని ఆనంద ఎంటర్ ప్రైజెస్‌లో మాక్‌డ్రిల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో డిఎంహెచ్ఒ డాక్టర్ డి.మహేశ్వరరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మురళీకృష్ణ, జిల్లా కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మితో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అలుపెరగని నేత చేబోలు

ప్రజాశక్తి - పాలకోడేరు

డివైఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకునిగా అనేక పోరాటాల్లో అలుపెరగని నేతగా చేబోలు సత్య నారాయణ చిరస్మరణీయులని సిఐటియు జిల్లా అధ్యక్షులు జె.ఎన్.వి.గోపాలన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ అన్నారు. చేబోలు సత్యనారాయణ నాలుగో వర్ధంతి సభ పాలకోడేరు ప్రజాసంఘాల కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు ఆశ్రియ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహిచారు. సభలో గోపాలన్, సత్యనారాయణ మాట్లాడుతూ నాడు కూలి, ఇళ్ల స్థలాల పోరాటాల్లో చేబోలు పాత్ర అద్వితీయమన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ సతీమణి చేబోలు దుర్గ, కుమార్తెలు చంద్రకళ, నిరీషా, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు దున్న మరియమ్మ, సిరా లక్ష్మి పాల్గొన్నారు.



చేబోలు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

ఒపిఎస్ అమలు కోరుతూ వినతి

ప్రజాశక్తి - పాలకొల్లు

ఓట్ ఫర్ ఒపిఎస్ కార్యక్రమంలో భాగంగా వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపీకి యుటిఎఫ్ నేతలు మంగళవారం వినతిపత్రం అందజేశారు. వైసిపి కార్యాలయంలో ఆయనకు వినతిపత్రం అందజేసిన యుటిఎఫ్ నేతలు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఒపిఎస్ అమలుపై ప్రకటించాలని కోరారు. దీనిపై గోపీ స్పందిస్తూ ఈ అంశాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్తానని, ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం, జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజశేఖర్, జిల్లా కార్యదర్శి జి.లక్ష్మీనారాయణ, పి.క్రాంతికుమార్, రాష్ట్ర కౌన్సిలర్ ఎంవి.రాజశేఖర్, పిల్లి శ్రీనివాస్, ఆయా మండలాల నేతలు పాల్గొన్నారు.



గుడాల గోపికి వినతి పత్రం సమర్పించిన యుటిఎఫ్ నేతలు

పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన తప్పనిసరి : జెసి

ప్రజాశక్తి - ఉండి

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్‌పై అధికారులకు అవగాహన తప్పనిసరి అని జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో ఇ-యాప్, పోస్టల్ బ్యాలెట్‌పై అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. జెసి మాట్లాడుతూ ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు తమ సమస్యలను ఏ విధంగా తెలియజేస్తున్నారు వంటి అంశాలను యాప్‌లో అప్‌లోడ్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఎన్నికల్లో ప్రతి ఓటూ ఎంతో కీలకమని, అందుకే పోలింగ్ విధుల్లో పాల్గొనే ఉద్యోగులు కూడా పూర్తిస్థాయిలో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని అన్నారు. వారి కోసం ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉందని గుర్తు చేశారు.

నిబంధనలు తప్పకుండా పాటించాలి

ఎన్నికల సంఘం నిబంధనలు తుచ తప్పకుండా పాటించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు సన్నద్ధంగా ఉండాలని జాయింట్ కలెక్టర్, ఉండి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి ఆదేశించారు. ఎఫ్ఎస్‌టి (ఫ్లయింగ్ స్క్వాడ్), విఎస్‌టి (వీడియో సర్వేలైన్స్), వివిటి (వీడియో వ్యూయింగ్), ఎస్ఎస్‌టి (స్టాటిక్ సర్వే లైన్స్) టీములతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశాల్లో నియోజకవర్గంలోని తహాశీల్దార్లు, ఎంపిడిఒలు, ఇఒపిఆర్‌డిలు, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి పాల్గొన్నారు.

అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలి : ఇన్‌ఛార్జి డిఆర్ఒ

ప్రజాశక్తి - పాలకొల్లు

సెక్టారు అధికారులు, బిఎల్ఒలు విధులను సక్రమంగా నిర్వహించాలని ఇన్‌ఛార్జి డిఆర్ఒ బి.శివనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం పాలకొల్లు మున్సిపల్ కార్యాలయంలో డిఆర్ఒ శివనారాయణ రెడ్డి అధ్యక్షతన సార్వత్రిక ఎన్నికలపై స్వీప్, బూత్ లెవెల్ అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో సెక్టారు అధికారులు, బిఎల్ఒలు పాత్ర ఎంతో కీలకమైందన్నారు. స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా చేయాలన్నారు. అనంతరం పురపాలక సంఘం నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకూ స్వీప్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టార్ అధికారులు, బిఎల్ఒలు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా వైసిపి : ముదునూరి

ప్రజాశక్తి - ఉండి

అభివృద్ధికి చిరునామాగా వైసిపి ప్రభుత్వం మారిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్‌రాజు అన్నారు. మంగళవారం మండలంలోని పెదపుల్లేరు, చిలుకూరు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సచివాలయాల భవనాలు, రైతు భరోసా కేంద్రం, సిసి రోడ్డు ప్రారంభోత్సవంలో ముదునూరి ప్రసాద్‌రాజు, ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్, డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా పరిపాలన సాగిస్తోందన్నారు. చిలుకూరులో సుమారు కోటి రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించినట్లు తెలిపారు. ఒక్క ఉండి నియోజకవర్గంలోనే సుమారు 100 కోట్ల రూపాయల రహదారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో పెదపుల్లేరు గ్రామ సర్పంచి కరణం పార్వతి వెంకటేశ్వరరావు, చినపుల్లేరు గ్రామ సర్పంచి పెన్మెత్స సావిత్రమ్మ, చిలుకూరు గ్రామ సర్పంచి ముదునూరి వెంకట సోమరాజు, ఎంపిపి ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు పాల్గొన్నారు.

నరసాపురం: మున్సిపల్ ఆడిటోరియం పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం పట్టణంలో రూ.2.12 కోట్లతో నిర్మిస్తున్న మున్సిపల్ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ త్వరలోనే పట్టణ ప్రజలకు ఆడిటోరియం అందుబాటులోకి రానుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బర్రె వెంకట రమణ, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు కేసరి గంగరాజు, మెర్లిన్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

మొగల్తూరు: మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాద్‌రాజు సిబ్బందికి సూచించారు. మంగళవారం మొగల్తూరు పంచాయతీ పరిధి గుంటపల్లవపాలెంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులతో మాట్లాడారు. పాఠశాలల్లో పారిశుధ్య మెరుగుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం చిన్నారులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం పథకం అమలు చేయాలని ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు ఆదేశించారు. ఆయన వెంట జెడ్‌పిటిసి సభ్యులు తిరుమాని బాపూజీ వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

పాలకోడేరు : రాబోయే రోజుల్లో ప్రభుత్వాన్ని ఆదరించి అండగా నిలవాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు ప్రజలను కోరారు. పాలకోడేరు మండల పరిషత్ అధ్యక్షులు భూపతి రాజు సత్యనారాయణ రాజు (చంటి రాజు) ఆధ్వర్యంలో పాలకోడేరులో నూతనంగా నిర్మించిన సచివాలయం-2 భవనం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు, వేంద్ర, కొండెపూడి గ్రామాల్లో నిర్మించిన నూతన సచివాలయ భవనాలు, పెన్నాడ అగ్రహారం నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ఎంఎల్‌సి కౌరు శ్రీనివాస్, డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహారావుతో కలిసి ప్రసాద్ రాజు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రాజు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిందన్నారు. ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్, పివిఎల్ మాట్లాడారు. కార్యక్రమాల్లో సర్పంచులు చిల్లా అనూష సత్యనారాయణ, ఇంజేటి మరియమ్మ, కడలి నాగేశ్వరి వీరబాబు, చింతపల్లి వెంకటనారాయణ (చిన్న) కౌరు విజయలక్ష్మి పాల్గొన్నారు.



పాలకోడేరు : సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రసాదరాజు

ఆచంట రామేశ్వరస్వామి ఉత్సవాలకు సర్వంసిద్ధం

ప్రజాశక్తి - ఆచంట

మహాశివరాత్రి ఉత్సవాలకు శ్రీ రామేశ్వరస్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి, యాత్రికులకు అవసరమైన అన్ని ఏర్పాట్లూ చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రామచంద్రకుమార్ తెలిపారు. మంగళవారం రామేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల ఆరో తేదీ నుంచి పదో తేదీ వరకు ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సుమారు 30 నుంచి 35 వేల మంది శివరాత్రి తిరునాళ్లలో పాల్గొంటారన్నారు. శివరాత్రికి వచ్చే యాత్రికులకు ఐదు రోజులపాటు అన్నదానం నిర్వహించడానికి అన్నదాన కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయం చుట్టూ క్యూలైన్ ఏర్పాటు చేశామన్నారు. అవాంఛనీయలు సంఘటనా జరగకుండా పెనుగొండ సిఐ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శివరాత్రి రోజున రథోత్సవంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐదు రోజులపాటు జరిగే శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ బుద్ధరాజు విద్యాసాగర్, పాలకవర్గ సభ్యులు అడ్డాల సూర్యప్రసాద్, కాండ్రేగుల కనకేశ్వరరావు, పూసపాటి కృష్ణ, వైసిపి నాయకులు పెచ్చెట్టి సత్యనారాయణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


పొటెన్షియల్ లింక్ క్రెడిట్ ప్లాన్ బుక్‌లెట్ ఆవిష్కరణ

భీమవరం : స్థానిక కలెక్టరేట్లో 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి జిల్లా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ బుక్‌లెట్‌ను జిల్లా వ్యవసాయ సలహా మండల ఛైర్మన్ కైగాల శ్రీనివాసరావు, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాబార్డు భారత దేశంలోని అన్ని జిల్లాలకు ఏటా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్లను ప్రచురిస్తోందన్నారు. తద్వారా వాస్తవిక, అమలు చేయగల క్రెడిట్ అవసరాలను రూపొందించడంలో బ్యాంకర్లకు సహాయంగా ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఇది ఫైనాన్స్ స్థాయి, యూనిట్ ఖర్చులు, గ్రౌండ్ లెవెల్ క్రెడిట్ ఫ్లో యొక్క సరళి, మారుతున్న పద్ధతులను పరిగణనలోకి తీసుకొని తయారు చేయబడుతుందన్నారు. ప్రొజెక్షన్ రూ.1820405.04 లక్షలు, మొత్తం వ్యవసాయ అంచనా రూ.1148246.56 లక్షలతో తయారు చేయబడిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కైగాల శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సంక్షేమపాలన ఘనత జగన్‌దే
ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్

ప్రజాశక్తి - కాళ్ల

ప్రతి గడపకూ ప్రభుత్వ పథకాలను వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా అందిస్తున్నామని, నవరత్నాలు ప్రవేశపెట్టి సంక్షేమ పాలన అందించిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని భీమవరం ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సీసలి, కాళ్ల, పెదఅమిరం గ్రామ సచివాలయాల్లో రైతు భరోసా, ఆరోగ్య కేంద్రాల భవనాలను ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్, చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్, డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నర్సింహరాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాలకొల్లు నియోజకవర్గ పరిశీలకుడు పాతపాటి శ్రీనివాసరాజు, భీమవరం నియోజవర్గ పరిశీలకుడు మోటుపల్లి గంగాధర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ గ్రంధి మాట్లాడుతూ కాళ్ల అమ్మమ్మ ఊరు అని, సీసలి మేనత్తూరు అని ఈ రెండు గ్రామాల్లో పలు ప్రారంభోత్సవాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పివిఎల్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు మరింత మేలు చేసే దిశగా రైతు భరోసా కేంద్రాల పనిచేస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి నిరుపేదలకు అనేక పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. అనంతరం కాళ్లలో రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని, సీసలిలో రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.23.94 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, రూ.25.80 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ సెంటర్‌ను ఎంఎల్ఎ ప్రారంభించారు. పెదఅమిరంలో రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.25.80 లక్షలతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ సెంటర్లను ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో కాళ్ల ఎంపిపి పెన్మత్స శిరీష విశ్వనాధరాజు, గ్రామ పంచాయతీ సర్పంచులు బందా విజయ, బిళ్లకుర్తి ధనలక్ష్మి, డొక్కు సోమేశ్వరరావు, ఉప సర్పంచి జవ్వాది కిషోర్, డాక్టర్ ఎం.గులాబ్ రాజ్‌కుమార్, వైసిపి మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు, వైసిపి నాయకుడు సరాబు ముకేష్, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.



పెదఅమిరంలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రసాద్ రాజు

కలెక్టర్‌ను కలిసిన ఐద్వా నేతలు

భీమవరం:ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ, పట్టణ కార్యదర్శి షేక్ సరోజిని మంగళవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలిశారు. 5వ డైరీ, క్యాలెండర్, మానవి బుక్కు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్సాపురంలో సబ్‌కలెక్టర్‌గా పని చేసినప్పటి నుంచి బాగా పరిచయమని, బాగున్నారా అని ఆత్మీయంగా పలకరించారు. మహిళా సమస్యలు ఏమైనా ఉంటే తన దగ్గరకు తీసుకురావాలని తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు.

కొనసాగిన ఇంటర్ సెకండియర్ పరీక్షలు

ఉండి: ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రెండో రోజు మంగళవారం ప్రశాంతంగా జరిగినట్లు యండగండి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పెద్దిరాజు తెలిపారు. తమ కళాశాలలో 176 మంది విద్యార్థులు జనరల్ ఆంగ్ల పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 173 మంది హాజరయ్యారని, ముగ్గురు గైర్హాజరయ్యారని తెలిపారు. 15 మంది విద్యార్థులు ఒకేషనల్ పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా మొత్తం విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.

నరసాపురం : ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో భాగంగా ఇంగ్లీష్ పేపర్ – 2 పరీక్ష మంగళవారం జరిగింది. నరసాపురం ఆదిత్య, శ్రీసూర్య, బిజెబిఎస్ ఉమెన్స్, గౌతమి, శ్రీ వైస్ డైమండ్ జూబ్లీ, భాస్కర్ కళాశాలలో జరిగింది. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. జంబ్లింగ్ విధానంలో పరీక్షలు జరుగుతున్నాయి. విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్షా కేంద్రంలోకి సిబ్బంది అనుమతిస్తున్నారు. బిజెబిఎస్ మహిళా కళాశాలలో ఇంగ్లీష్ టు పేపర్‌కు 219 మంది హాజరుకావాల్సి ఉండగా 210 మంది హాజరయ్యారు. 9 మంది గైర్హాజరయ్యారు.

22, 23 తేదీల్లో ఎస్‌ఆర్‌కెఆర్‌లో నిపుణ 2కె 24

ప్రజాశక్తి – భీమవరం రూరల్

ఎస్ఆర్‌కెఆర్ ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐఎస్‌టిఇ) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 22, 23వ తేదీల్లో కళాశాలలో నిపుణ 2కె 24 పేరిట జాతీయస్థాయి విద్యార్థి సింపోజియం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కెవి.మురళీకృష్ణంరాజు చెప్పారు. దీనికి సంబంధించి పోస్టర్‌ను కళాశాల డైరెక్టర్ ఎం.జగపతిరాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐఎస్‌టిఇ ఫ్యాకల్టీ అడ్వయిజర్ ప్రొఫెసర్ రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అన్ని ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన విద్యార్థులు ఇందులో భాగస్వామ్యం కానున్నారని పేర్కొన్నారు. తమ కళాశాల ఐఎస్‌టిఇ విద్యార్థి విభాగం గతంలో వరుసగా రెండు సార్లు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయస్థాయిలో అత్యుత్తమ రికార్డు సాధించిందన్నారు. ఐఎస్‌టిఇ ఛైర్‌పర్సన్ శశాంక్ నక్క, జనరల్ సెక్రటరీ పి.శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలి

ప్రజాశక్తి – గణపవరం

పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని డిపిఎంఒ సిహెచ్.ధనలక్ష్మి తెలిపారు. మంగళవారం స్థానిక ఒకటో సచివాలయం వద్ద జరుగుతున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆమె తనిఖీ చేశారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందించి ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా వైద్య శాఖ అధికారులు పనిచేయాలని సూచించారు. గణపవరం పిహెచ్‌సి సిబ్బంది చేపట్టిన ఇంటింటికీ వైద్య సిబ్బంది కార్యక్రమం పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ విల్సన్‌బాబు, ఆరోగ్య కార్యకర్తలు, స్టాఫ్ నర్స్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పడాలలో ఎన్ఎస్ఎస్ క్యాంప్

ప్రజాశక్తి – తాడేపల్లిగూడెం

శశి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకంలో భాగంగా తాడేపల్లిగూడెంలోని పడాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం రెండో రోజులో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్ విద్యార్థులు, పడాల గ్రామ సచివాలయ కార్యదర్శి కె.శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొని గ్రామంలోని కమ్యూనిటీ హాల్, అంగన్వాడీ కేంద్రాల పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం విద్యార్థులు గ్రామస్తులకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి, తడి పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లు, విద్యార్థులను కళాశాల వైస్ ఛైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ, ప్రిన్సిపల్ మొహమ్మద్ ఇస్మాయిల్ అభినందించారు.

రామ్మోహన్‌రావుకు నివాళి

ప్రజాశక్తి – తాడేపల్లిగూడెం

నేషనల్ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకులు పి.రామ్మోహన్‌రావు వర్ధంతి సభను మంగళవారం తాడేపల్లిగూడెం డిపో ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ రామ్మోహన్‌రావు 1967లో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆర్‌టిసిలో ఏర్పాటు చేశారని, 1969లో మొదటిసారిగా గుర్తింపు పొంది అంచలంచెలుగా ఎదుగుతూ నేడు పి.రమణారెడ్డి, వై.శ్రీనివాసరావు నాయకత్వంలో ఆర్‌టిసిలో ఏకైక మెజార్టీ సభ్యులతో గుర్తింపు పొందిన యూనియన్‌గా ఉందని తెలిపారు. డిపో మేనేజర్ మూర్తి మాట్లాడారు. కార్యక్రమంలో డిపో అధ్యక్ష కార్యదర్శులు రవిశంకర్, రవికుమార్, జిల్లా రీజినల్ వైస్ ప్రెసిడెంట్ డి.విజయ కుమార్ పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

ఆచంట:ప్రజా సంక్షేమమే లక్ష్యంగా శివారు ప్రాంతాలకు సైతం సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రూ.3 లక్షలతో వల్లూరు పంచాయతీ పరిధి కాంబొట్లపాలెం కనకదుర్గ అమ్మవారి గుడి దగ్గర సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపిపి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకూ వల్లూరు గ్రామానికి సుమారు రూ.33 లక్షలతో వివిధ పనులకు శంకుస్థాపనలు చేసి వాటిని పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నేలపూడి బేబీ రామ్మోహన్‌రావు, వైస్ ఎంపిపి తాళం శ్రీనివాసరావు, ఉప సర్పంచి గెద్దాడ శ్రీనివాసరావు, మాజీ సర్పంచి బండి శ్యామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

టిబి రోగులకు మందుల పంపిణీ

తాడేపల్లిగూడెం:త్రి ఎఫ్ ఇండస్ట్రీస్ వారి రామేశ్వర్ బాలకృష్ణ గోయెంకా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పిహెచ్‌సిలో టిబి పేషెంట్లకు పోష్టికాహారం పంపిణీ చేసినట్లు అసిస్టెంట్ మేనేజర్ జి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా టిబి రోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం 31 మందికి మందులు, పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కె.ఆశాలత, సూపర్‌వైజర్ క్రిస్టయ్య, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి – నరసాపురం

వైఎన్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఐ అండ్ ఐఐ సామాజిక సేవా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో రాజుల్లంక, ఎల్‌బి చర్ల, బైనపాలెం గ్రామాల్లో 'ఓటు హక్కుపై అవగాహన' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్ యాకోబు, సామాజిక సేవా విభాగం సమన్వయకర్త బి.ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా రాజుల్లంక సర్పంచి ముదునూరి మాస్రాజును కలిసి కరపత్రాన్ని అందజేశారు. నిజాయితీగా ఓటు వేయాలని, ప్రలోభాలకు, ప్రచారాలకు లోబడకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆలోచనతో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ గంధం శ్రీరామ కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

తూర్పుతాళ్లులో జనంలోకి జనసేన

నరసాపురం:అభ్యర్థి ఎవరైనా సరే వారి గెలుపు కోసం ప్రజలు కృషి చేయాలని జనసేన నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొమ్మిడి నాయకర్ అన్నారు. మంగళవారం తూర్పుతాళ్లు పంచాయతీ కర్రింశెట్టి వారిపాలెంలో జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ టిడిపి, జనసేన కూటమి అభ్యర్థి గెలుపు కోసం ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజలందరూ టిడిపి, జనసేన కూటమికి మద్దతు తెలపాలన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన – టిడిపి ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జక్కం బాబ్జి, ఆకన చంద్రశేఖర్, కోటిపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేస్తున్నాం : ఎంఎల్ఎ

భీమవరం రూరల్:రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరంలో గ్రంధి వెంకటరత్నం, వెంకటేశ్వరరావు వంద పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి రెండో విడతగా మంజూరైన రూ.28 కోట్ల నిధులతో చేపట్టే పనులకు ఆయన మంగళవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

శాంతిభద్రతలకు విఘాతం కలగనీయొద్దు

పోలీసు అధికారులకు ఎస్‌పి అజిత ఆదేశం

ప్రజాశక్తి – భీమవరం రూరల్

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కల్గకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలతో స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరం నుంచి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీస్ స్టేషన్లవారీగా పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై ఆమె ఆరా తీశారు. కేసుల పరిష్కారానికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ముందుగానే సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అనుసరించాల్సిన కార్యాచరణ గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

స్వర్ణాంధ్రకు ఎఐఎంఆర్ సొసైటీ అవార్డులు

ప్రజాశక్తి – నరసాపురం

ఎఐఎంఆర్ సొసైటీ అవార్డులు స్వర్ణాంధ్ర కాలేజ్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సురేష్‌కుమార్, అధ్యాపకులు ఎఐఎంఎల్ విభాగాధిపతి బొమ్మ రామకృష్ణ, మద్దు రామభద్రరావు దక్కించుకోవడంపై విద్యా సంస్థల ఛైర్మన్ కెవి.సత్యనారాయణ, ట్రెజర్ కెవి.స్వామి, డైరెక్టర్ ఎ.శ్రీహరి హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని సిఎంఆర్ కళాశాలలో అవార్డుల ప్రదానోత్సవం ఇటీవల నిర్వహించినట్లు మంగళవారం తెలిపారు. కళాశాలకు దేశస్థాయిలో ఎఐ ఎడ్యుకేషన్ అవుట్ రీచ్ ఛాంపియన్ అవార్డును సొంతం చేసుకోవడంతో పాటు ప్రిన్సిపల్ ఎస్.సురేష్‌కుమార్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కిందన్నారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన అధ్యాపకులను సత్కరించారు.

టిడిపి కంచుకోటను నిలబెట్టుకుంటాం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి – ఉండి

50 వేల మెజార్టీతో టిడిపి కంచుకోటను నిలబెట్టుకుంటామని ఎంఎల్ఎ మంతెన రామరాజు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు అన్నారు. మంగళవారం మండలంలో మంతెన రామరాజు, నాగరాజు సుడిగాలి పర్యటన నిర్వహించి టిడిపి, జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంతెన రామరాజు, నాగరాజు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితమే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సిట్టింగ్ స్థానాలను సిట్టింగ్ ఎంఎల్ఎలకే కేటాయిస్తూ ప్రకటించారని తెలిపారు. తాను రెండోసారి ఎంఎల్ఎ అభ్యర్థిగా ఉండి నుంచి పోటీ చేయడం జరుగుతోందని, తనను ఆశీర్వదించి భారీ మెజార్టీ కట్టబెట్టాలని మంతెన రామరాజు కోరారు. తనకు సీటు కేటాయించినప్పటికీ జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు ఎటువంటి ఆవేదనకు లోను కాకుండా తనకు సహకారం అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తిగ శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, జనసేన మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వన్‌స్టాప్ సెంటర్ ద్వారా అనాథ పిల్లలకు రక్షణ

ప్రజాశక్తి – వీరవాసరం

కొత్తగా ప్రవేశపెట్టిన వన్ స్టాప్ సెంటర్ ద్వారా అనాథ శిశువులకు రక్షణ కల్పించనున్నట్లు భీమవరం ప్రాజెక్టు సిడిపిఒ టికె.లక్ష్మీకాంతం తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 1 నుంచి 8వ తేదీ వరకూ ఐసిడిఎస్ నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఆమె మంగళవారం వీరవాసరంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భార్యాభర్తల మధ్య గొడవల వల్ల పిల్లలు వన్‌స్టాప్ సెంటర్‌లో ఉండాల్సి వస్తే కౌన్సిలింగ్ ద్వారా వారిలో పరివర్తన కలుగజేస్తామన్నారు. అనాథ శిశువుల సమాచారాన్ని శిశుగృహ మేనేజర్‌కు తెలియజేయాలన్నారు. లింగం బేధం లేకుండా ఆడ, మగకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో శిశుగృహ మేనేజర్ జయలక్ష్మి, సూపర్‌వైజర్లు వి.కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

వాలంటీర్‌కు అభినందన

ప్రజాశక్తి – పెనుగొండ

గ్రామ వాలంటీర్ శిల్లా శిరీష విశాఖపట్నం వెళ్లి మరీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లబ్ధిదారునికి పెన్షన్ అందించడంతో విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచి నల్లూరి సత్యనారాయణ వాలంటీర్‌ను అభినందించారు. మంగళవారం సర్పంచి సత్యనారాయణ మాట్లాడుతూ ఆచంట నియోజకవర్గం పెనుగొండ మండలం దేవ గ్రామ సచివాలయ వాలంటీర్ చిల్లా శిరీష విశాఖపట్నం హాస్పిటల్‌లో కాలుకు ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొందుతున్న ఈదా సన్నీకి పింఛను అందజేసినట్లు తెలిపారు. వాలంటీర్‌ను వైస్ ఎంపిపి పాలపర్తి సుబ్రహ్మణ్యం, సాకా సుబ్రహ్మణ్యం, సొసైటీ ఛైర్మన్ గుడాల రామకృష్ణ, గ్రామస్తులు అభినందించారు.

అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి – నరసాపురం

నరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో పెనుమంట్ర, పాలకొల్లు, మొగల్తూరు, ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్వాడీ సహాయకుల పోస్టుల భర్తీకి మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్త్రీ శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బి.సుజాత రాణితో కలిసి ఆర్‌డిఒ ఎం.అచ్యుత అంబరీష్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ నరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని పెనుమంట్ర, పాలకొల్లు ఆచంట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మొత్తం 15 అంగన్వాడీ సహాయకుల పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. ఈ పోస్టులకు 26 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 21 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారయ్యారని తెలిపారు. అభ్యర్థులు మధ్యవర్తులు, దళారీల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఆమోదం నిమిత్తం జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సూజాతరాణి, డిప్యూటీ డిఎంహెచ్ఒ ప్రసాద్, సిడిపిఒలు బి.ఊర్మిళ పాల్గొన్నారు.

రేషన్ వాహనం ద్వారా ప్రజలకు సేవలందించాలి

జెసి రామసుందర్ రెడ్డి

ప్రజాశక్తి – ఉండి

ఎండియు మొబైల్ వాహనం ద్వారా నిత్యావసర సరుకులు అందించడంలో ప్రజలకు మంచి సేవలందించాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉండిగలోని మండల పంపిణీ కేంద్రం షాపు నంబరు 5కు సంబంధించిన ఎండియు మొబైల్ వాహనాన్ని జెసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిత్యావసర వస్తువుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం స్థానికులతో మాట్లాడారు. ఎండియు వాహనాల ద్వారా అందుతున్న సేవలపై ఆయన ఆరా తీశారు. ఈ తనిఖీలో ఎఎస్ఒ ఎం.రవిశంకర్, సివిల్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

20వ వార్డులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పర్యటన

ప్రజాశక్తి – నరసాపురం

డ్రెయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ బర్రె వెంకట రమణ సిబ్బందిని ఆదేశం చారు. అన్నారు. మంగళవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంకట రమణ, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు పట్టణంలోని 20వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి రోజూ వార్డుల్లో ఫాగింగ్ చేయించాలన్నారు. డ్రెయిన్‌లో సిల్ట్ తీసిన తరువాత ఎంఎల్ ఆయిల్ చల్లించాలని, బ్లీచింగ్, సున్నం కలిపి తడిచెత్త తీసిన చోట చల్లించాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. 20వ వార్డు కౌన్సిలర్ వంగా శ్రీకాంత్ కన్నా, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణ పారిశుధ్య పరిస్థితులను మరింత మెరుగుపర్చేందుకు పారిశుధ్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేసరి గంగరాజు, భరత్, కావాలి నాని, ప్రకాష్ పాల్గొన్నారు.

సేవకునిగా పనిచేస్తా.. మరోసారి అవకాశం ఇవ్వండి

ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి – పోడూరు

రాష్ట్రంలో అధికా రంలోకి రాబోయే టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వంలో వాలంటీర్ వ్యవస్థను కొనసాగించి జీతాలు మరింత పెంచుతామని ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన మంగళవారం పెనుమదంలో ఇంటింటా పాదయాత్ర నిర్వహించారు. తనను ఆశీర్వదించి గెలిపించాలంటూ అభ్యర్థించారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సేవకునిగా పని చేస్తానంటూ చెప్పుకొచ్చారు. రామానాయుడుకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో అన్ని ధరలు పెరిగాయని, ఈ పరిస్థితుల్లో రూ.5 వేల చాలీచాలని జీతంతో వాలంటీర్లు ఏ విధంగా బతుకుతారని ప్రశ్నించారు. టిడిపి, జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే జీతం పెంపుతో పాటు అన్ని సౌకర్యాలూ కల్పిస్తామన్నారు. టిడిపి ప్రభుత్వంలోనే పెనుమదంలో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రూ.8 కోట్లతో యడ్ల బజార్ నుంచి పెనుమదం వరకూ ప్రధాన రహదారులు నిర్మించినట్లు తెలిపారు. టిడిపి, జనసేన ప్రభుత్వంలో గ్రామంలోని ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, పెన్మత్స రామభద్రరాజు, కడలి ఆంజనేయులు, దేవరపు దొరబాబు, తానేటి బాబూరావు పాల్గొన్నారు.

తాపీ చెక్కిన శిల్పం పుస్తక పరిచయం

ప్రజాశక్తి – భీమవరం రూరల్

ఐదో తరగతి వరకూ మాత్రమే చదివిన తాపీ మేస్త్రీ వడ్డీ సుబ్బారావుచే రచించిన తాపీ చెక్కిన శిల్పం పుస్తక పరిచయ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చినఅమిరం హైస్కూల్ లైబ్రరీని సందర్శించి పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా లైబ్రరీ రీడర్స్ ఫారం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేగేశ్న అనురాధ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు చదవడంతో పాటు రచనలు కూడా చేయాలనే ప్రేరణ సుబ్బారావు ద్వారా పొందాలన్నారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడానికి కృషి చేస్తున్న సుబ్బారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు చింతపల్లి ప్రసాదరావు, పాఠశాల ప్రథమ సహాయకురాలు పికెడి.రాజ్యలక్ష్మి, పి.సునీత, ఎం.సుభద్ర సూర్యకుమారి పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం : మేరీ

ప్రజాశక్తి – ఉండి

లింగ నిర్ధారణ, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి.మేరీ అన్నారు. మంగళవారం చెరుకువాడలో అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కిశోర బాలికలతో ర్యాలీ నిర్వహించి బేటీ బచావో బేటీ పడావో, బాల్య వివాహాలపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పి.మేరీ మాట్లాడుతూ చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. బాల్యంలోనే గర్భం దాల్చడం వల్ల గర్భాశయ ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. బాల్యంలోనే వివాహాలు చేయడం వల్ల భార్యాభర్తల మధ్య సఖ్యత ఏర్పడక విడిపోయే ప్రమాదం ఎక్కువగా ఉందన్నారు. లింగ నిర్ధారణ చట్టం చట్టరీత్యా నేరమన్నారు. బాలికలకు చదువు చాలా ముఖ్యమన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఎఎన్ఎం అనూష, మహిళా పోలీస్ ఎం.అలేఖ్య, అంగన్వాడీలు శాంతిరత్నం, విజయ, విజయరత్నకుమారి, కనకదుర్గ, పద్మ రాణి, కిశోర బాలికలు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు న్యాయం చేయాలని ధర్నా

ప్రజాశక్తి – ఆచంట

రహదారులను విడగొట్టి ఇళ్ల స్థలాలుగా కేటాయించడం సమంజసం కాదని సిపిఎం మండల కార్యదర్శి కూసంపూడి సుబ్బరాజు అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పెనుమంట్ర గ్రామ పంచాయతీ పరిధి బ్రాహ్మణచెరువులో సుమారు 20 సంవత్సరాల క్రితం ఇళ్ల స్థలాల కోసం డబ్బులు కట్టించుకుని రెండు సెంట్ల స్థలం కేటాయిస్తానని తర్వాత సెంటున్నర మాత్రమే కేటాయించారని తెలిపారు. లబ్ధిదారులు సెంటున్నర ఇస్తున్నారని అడిగితే మీకు భవిష్యత్తులో ఉపయోగపడేలా అభివృద్ధి కార్యక్రమాల కోసం కొంత స్థలాన్ని కేటాయించామని అది భవిష్యత్తులో మీరే అనేక అభివద్ధి కార్యక్రమాల కోసం ఉపయోగించుకోవచ్చని చెబుతున్నారని లబ్ధిదారులు తెలిపారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులందరు రాజీ పడినట్లు తెలిపారు. విషయంపై గతంలో పెనుమంట్ర తహశీల్దార్‌కు, గత జిల్లా కలెక్టర్ ప్రశాంతికి వినతిప్రతాలు అందజేశామని తెఇపారు. కలెక్టర్ స్పందించి సమస్య ఉందని విచారణ జరపాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అయినా పట్టించుకోలేదని తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు కోరారు. కార్యక్రమంలో వాసంశెట్టి నాగమణి, బాలం సీత, బొంతు భవాని, జోగి అమ్మాజీ, బొక్క వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

టిడిపికి జనసేన మద్దతుపై ఉప్పులూరు సర్పంచి అసంతృప్తి

ప్రజాశక్తి – ఉండి

టిడిపికి జనసేన మద్దతు తెలపడంపై ఉప్పులూరు సర్పంచి యర్రా దుర్గారావు అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం ఎంఎల్ఎ రామరాజు ఉప్పులూరు వెళ్లి జనసేనకు చెందిన గ్రామ సర్పంచి దుర్గారావును తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన దుర్గారావు తాను ఎంపిటిసిగా పోటీ చేసిన సమయంలో టిడిపి అభ్యర్థి పోటీలో నిలవడంతో తాను స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో తాను టిడిపికి ఎలా మద్దతు ఇవ్వగలనని ఎంఎల్ఎను ప్రశ్నించారు. దీనిపై ఎంఎల్ఎ స్పందిస్తూ గత ఘటనలు మరిచి సహకరించాలని, ఐక్యంగా ముందుకెళ్లి వైసిపిని ఓడించాల్సిన అవసరం ఉందని సర్దిచెప్పారు.

జయహో బిసి సభకు తరలిన టిడిపి, జనసేన శ్రేణులు

ప్రజాశక్తి – భీమవరం రూరల్

బిసిలకు న్యాయం టిడిపితోనే సాధ్యమని కృష్ణ బలిజ సేవా సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, టిడిపి బిసి సాధికారిత కమిటీ డైరెక్టర్ గంటా త్రిమూర్తులు అన్నారు. గుంటూరులో జరుగుతున్న జయహో సభకు భీమవరం శ్రీనివాస్ థియేటర్ సెంటర్ నుంచి టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆదేశాల మేరకు గంటా త్రిమూర్తులు ఆధ్వర్యంలో సుమారు 118 మంది టిడిపి, జనసేన శ్రేణులు ర్యాలీగా ట్రెయిన్, కార్లలో తరలివెళ్లారు. త్రిమూర్తులు మాట్లాడుతూ జయహో సభలో బిసి డిక్లరేషన్ ప్రకటించడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో గంటా నాగలక్ష్మి, శ్రీనివాసరావు, వినాయక్ పాల్గొన్నారు.

మొగల్తూరు : మండలం నుంచి టిడిపి, జనసేన నాయకులు మంగళగిరి జయహో బిసి సభకు తరలివెళ్లారు. టిడిపి, జనసేన నాయకులు గుబ్బల నాగరాజు, పాలా రాంబాబు, జోగి పండు, పంపన భగవాన్, మోకా విజయభాస్కర్ తదితర నేతలు ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి వెళ్లారు.

కొట్లు అద్దె లైసెన్సు హక్కు టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురం మండలం, నరసాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ కపిల మల్లేశ్వరస్వామి వారి ఆలయం తాలూకు 11 షాపులను ది. 01-06-2024 నుండి 31-05-2027 వరకు 3 సం॥రంలు అద్దె కొరకు ది. 15-03-2024 సం॥రం తేదీ శుక్రవారం ఉదయం 10.00 లకు సదరు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిచే దేవాదాయ, ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున సదరు ఆలయం వద్ద బహిరంగ వేలం నిర్వహించబడును.

వ.నెం.	షాపు నెం.	షాపు కొలతలు	ఆక్షన్ డిపాజిట్ రూ.
1	షాపు నెం.1	10.4×11	10,000/-
2	షాపు నెం.2	9.8×7.5	10,000/-
3	షాపు నెం.3	9.8×7.10	10,000/-
4	షాపు నెం.4	8.11×18.7	10,000/-
5	షాపు నెం.5	8.11×9.4	10,000/-
6	షాపు నెం.6	9.2×9.9	10,000/-
7	షాపు నెం.7	7.10×9.2	10,000/-
8	షాపు నెం.8	6.4×5.11	10,000/-
9	షాపు నెం.9	6.3×6	10,000/-
10	షాపు నెం.10	5.10×8.3	10,000/-
11	షాపు నెం.11	22×15.3	10,000/-

ముఖ్యమైన పాట షరతులు: 1. సదరు వేలం పాట సదరు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిచే నిర్వహించబడును. 2. ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించవలెను.

సం/- **కార్యనిర్వహణాధికారి**
శ్రీ కపిల మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం
నరసాపురం, ప॥గో॥జిల్లా, 89852 16805
నరసాపురం
తేది. 05-03-2024

చిన్నారులకు వైద్య పరీక్షలు

మొగల్తూరు:మండల కేంద్రంలోని రెండో నంబర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు లక్ష్మీసార్జంతి చిన్నారులను పరీక్షించి వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎఎన్ఎంలు ఆరోగ్యశాఖ సిబ్బంది పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

[illegible] అయిన ఏలూరు జిల్లా నాగుల దేవునిపాడు (గ్రామం) దెందులూరు మండలం కు చెందిన ఈడ్పుగంటి భాస్కర్ S/o. కోటేశ్వరరావు అనువారు తెలియ చేయునది ఏమనగా నా వారి యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం. 5564/2006 గల ఒరిజినల్ డాక్యుమెంట్ దెందులూరు గ్రామం నందు జిరాక్స్ తీయించుకుని వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈ క్రింది అడ్రస్ కు తెలియ చేయగలరు.

బి.వి. అప్పారావు అడ్వకేట్
ఏలూరు, సెల్: 9440188346

పాస్‌పోర్టు పోయినది

అగ్రహారపు వీరబాబు, తండ్రి: వెంకటరావు అను నేను నా యొక్క పాస్‌పోర్టు పడిపోయినది. పేకేరు గ్రామంలో పాత ఇంటి నుండి కొత్త ఇంటికి వెళుతుండగా నాయొక్క పాస్‌పోర్టు పడిపోయినది. పాస్‌పోర్టు నెంబర్ L3891216 గల పాస్‌పోర్టు ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

అడ్రస్: అగ్రహారపు వీరబాబు
తండ్రి: వెంకటరావు
చాకలి చెరువు గట్టు, పేకేరు
ఇరగవరం మండలం, ప॥గో॥జిల్లా
పిన్: 534320
సెల్: 70756 45174

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం రెండవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. No. 02/2017 in O.S. 476/2005

బిట్వీన్:
పద్మనాభుని నాగేశ్వరరావు –వాది/ DHR
అండ్
1. మామిడి సత్య వరప్రసాద్
2. మామిడి వెంకటకృష్ణ
–ప్రతివాదులు/ JDRs

పై నెంబరు E.P. గ్రంధములో ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **ది. 18-03-2024 సం॥రం తేదీన** శ్రీయుత పై కోర్టు వారి ఎదుట బహిరంగముగా వేలం వేయబడును. కావలసినవారు సదరు వేలం పాటలో పాల్గొని సదరు ఆస్తిని కోర్టు వారి షరతులకు లోబడి పాడుకొనవచ్చును.

షెడ్యూలు: పశ్చిమగోదావరి జిల్లా, భీమడోలు సబ్ రిజిస్ట్రరీ, ఉంగుటూరు మండలం, నల్లమాడు గ్రామపంచాయతి పరిధిలోని ఆర్.ఎస్. నెం. 103/2ఎ లోని య. 4.34 సెంట్లు ఈ భూమికి హద్దులు.
తూర్పు: గౌతు సత్యనారాయణ భూమి.
దక్షిణం: వడ్లమూడి నరసింహమూర్తి భూమి.
పడమర: కాండేపు సుబ్బారావు భూమి.
ఉత్తరం: సుంకరవల్లి రామచంద్రరావు భూమి.
ఈ హద్దుల మధ్య య. 4.34 సెంట్లు భూమి.
వాది నిమిత్తం: రూ. 4,00,000/-
అమీనా విలువ: రూ. 9,00,000/-

దాసరి ఫణిభూషణ ప్రసాద్
DHr తరపు అడ్వకేట్
తాడేపల్లిగూడెం వెలమపేట, పెంటపాడు
ది.04-3-2024 సెల్: 9849216746

నోటీసు
మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 134/2020

బిట్వీన్:
మెస్సర్స్ వెంకటేశ్వర అసోసియేట్స్, పౌల్ట్రి మెడికల్ సప్లయర్స్, డోర్ నెం. 10-179, కెనాల్ రోడ్డు, ద్వారపూడి, మండపేట మండలం, మే॥పా॥ నల్లమిల్లి శ్రీహరిరెడ్డి –వాది
అండ్
1. మెస్సర్స్ నెక్సస్ ఫీడ్స్ లిమిటెడ్, శిసల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమగోదావరి జిల్లా.
2. గొలుగూరి శ్రీరామరెడ్డి, మేనేజింగ్ డైరక్టర్, మెస్సర్స్ నెక్సస్ ఫీడ్స్ లిమిటెడ్, శిసల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమగోదావరి జిల్లా.
–ప్రతివాద్లు

టు: 2వ ప్రతివాది:
గొలుగూరి శ్రీరామరెడ్డి, మేనేజింగ్ డైరక్టర్, మెసర్స్ నెక్సస్ ఫీడ్స్ లిమిటెడ్, శిసల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమగోదావరి జిల్లా.

పై నంబరు దావా నందు 2వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు దావా నందు సమన్లు పంపించిననూ మీరు పుచ్చుకొనక అవైడ్ చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు ఈ పబ్లికేషను ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా, పై దావాలో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టులో **ది. 15-03-2024 వాయిదా అయి ఉన్నది. కావున 2వ ప్రతివాది అయిన మీరు పై తేదీన ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గానీ / వకీలు ద్వారా గాని కోర్టుకు హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షంలో తీర్మానం చేయబడునని యిందుమూలముగా మీకు తెలియచేయడమైనది.

ఆలమూరు **పి.వెంకట్రావు,** అడ్వకేట్
ది.6-3-24 ఆలమూరు, సెల్:9133101331

గ్రామపంచాయతీ కార్యాలయం, ఆచంట వేమవరం

ఆచంట మండలం, పశ్చిమగోదావరి జిల్లా

టెండరు నోటీసు

రి.క.నెం./2024 తేది.6-3-2024

పశ్చిమగోదావరి జిల్లా, ఆచంట మండలం, ఆచంట వేమవరం గ్రామపంచాయతీకి 2024-25 సం॥నకు అనగా ది. 1-4-2024 నుండి 31-3-2025 వరకు ఈ దిగువ షెడ్యూలు నందు ఉదహరించిన పనులు చేయుటకు మరియు అయిటములు సప్లయి చేయుటకు సీలు టెండర్లు ది. 18-3-2024వ తేది మధ్యాహ్నం గం॥ 2.00ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయము వద్ద పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని గ్రామపంచాయతీ వద్ద సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం॥ 2.30 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు దాఖలు చేయువారు షెడ్యూలు నందు పేర్కొనబడిన ధరావత్తు చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములు ఈ కార్యాలయము పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1	వీధిలైట్లు మరియు విడి సామానులు సప్లయికి	రూ.50/-
2	పి.డబ్ల్యు.ఎస్. సామానులు సప్లయి చేయుటకు	రూ.50/-
3	పబ్లిక్ హెల్తు సామానులు సప్లయి చేయుటకు	రూ.50/-
4	స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు	రూ.50/-
5	పారిశుద్ధ్య సిబ్బంది నియామకాలు కాంట్రాక్టు పద్ధతి-6	రూ.50/-
6	పంపు ఆపరేటర్స్ కాంట్రాక్టు పద్ధతి-3	రూ.50/-
7	వీధి లైట్లు రిపేరు కాంట్రాక్టు పద్ధతి-2	రూ.50/-
8	గ్రీన్ గార్డ్-1	రూ.50/-
9	పి.డబ్ల్యు.ఎస్. సిబ్బందికి దుస్తులు, సబ్బులు, చెప్పులు, టవల్స్, కొబ్బరినూనెకి	రూ.50/-

సం/- **జక్కంశెట్టి చంటి, సర్పంచ్**
గ్రామపంచాయతి, ఆచంట వేమవరం
ఆచంట మండలం, ప॥గో॥జిల్లా

సం/- **పిన్నింటి చంద్రశేఖర్, పంచాయతి కార్యదర్శి**
గ్రామపంచాయతి, ఆచంట వేమవరం
ఆచంట మండలం, ప॥గో॥జిల్లా